RNI NO:APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం । 10 । జూలై । 2026

# శాతవాహనలోబంజారాల తీజ్ ఉత్సవాలు



**కరీంనగర్ టౌన్:జులై 09 (తెలంగాణ వాణి)**

శాతవా హన విశ్వవిద్యాలయ లైబ్రరీ ప్రాంగణంలో బంజారా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వర్షాకాల సాంస్కృతిక పండుగ తీజ్ ఉత్సవాలు గురువారం అత్యంత వైభ వంగా జరిగాయి. బంజారా సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా నిర్వహించి న ఈ వేడుకలకు విశ్వవిద్యాలయ విద్యార్థులు,అధ్యాపకు లు హాజరవగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాతవాహన ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే తీజ్ పండుగ బంజారాల విశిష్ట సంస్కృతికి అద్దం పడుతుంద ని కొనియాడుతూ విద్యార్థు లు ఉన్నత చదువులు చదువుకుంటూనే,తమ మూలాలను,సాంప్రదాయా లను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.క్యాంపస్‌లో ఇలాంటి సాంస్కృతిక ఉత్స వాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల మధ్య ఐక్యత, సృజనాత్మకత పెరుగుతా యని అన్నారు.గౌరవ అతిథిగా ఆచార్య పి.సతీష్ కుమార్ మాట్లాడుతూ బంజా రా సమాజం చాలా భక్తిశ్రద్ధల తో జరుపుకునే ఈ తీజ్ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ఇది వారి సంస్కృతికి అద్దం పడుతుందని ఈ ఉత్సవాలను ప్రతి సంవత్స రం జరుపుకోవాలన్నారు. అలాగే విశిష్ట అతిథులుగా ఎస్సీ,ఎస్టీ సెల్ డైరెక్టర్,ఆర్ట్స్, లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ బంజారా సంస్కృతి కలకాలం నిలవాలంటే వారి ఆచార సంప్రదాయాలైన పండగలను వివిధ కార్యక్రమాలను జరు పుకోవాలని తెలిపారు. సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రమాకాంత్ తదితరులు పాల్గొని వేడుకలను పర్యవేక్షించారు.అనంతరం ఉత్స వాలను విజయవంతంగా నిర్వహించిన బంజారా విద్యార్థి సంఘం ప్రతినిధు లను,విద్యార్థులను అతి థులు అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు విశ్వవిద్యాలయ అధికారులను,ఆచార్యులను సాంప్రదాయబద్ధంగా శాలువా లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు అనిల్,తరుణ్, రామక్రిష్ణ,వైష్ణవి,దివ్య బుల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 23 ఎల్‌బీనగర్‌లో భారీ బహిరంగ సభ

## పోస్టర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్ వీరభద్రం




**టేకులపల్లి, జూలై 9 (తెలంగాణ వాణి)**

పీఎస్‌సీపీ/టీఎస్‌సీపీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆగస్టు 23న హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్ స్టేడియంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ, దానికి సంబంధించిన బస్సు యాత్ర పోస్టర్‌ను టేకులపల్లి మండల తహసీల్దార్ వీరభద్రం గురువారం ఆవిష్కరించారు. టేకులపల్లి తహసీల్దార్ కార్యాలయం, మరియు గౌడ్ జూనియర్ కాలేజీలలో ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ఆగస్టు 23న జరిగే బహిరంగ సభ ప్రచారంలో భాగంగా ఆగస్టు 11న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి బస్సు యాత్ర ప్రారంభం కానుందని తెలిపారు. ఈ యాత్ర రాష్ట్రంలోని 33 జిల్లాల మీదుగా సాగుతుందని వివరించారు. టీఎస్‌సీపీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షురాలు సీత ప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ నాయకత్వంలో ఈ బస్సు యాత్ర ద్వారా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించి, ఎల్‌బీ నగర్ స్టేడియం సభను అపూర్వ విజయవంతం చేస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల సభ్యులు మూడు రమణ, భూక్య నాగు నాయక్, నాగేశ్వరరావు, సింధుజ, లావణ్య, స్వాతి, అలాగే గౌడ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పవన్ కుమార్, అధ్యాపకులు బసవమ్మ, శ్రీనివాస్, అలీ తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ సెక్రెటరీ పర్వతం రాజేశ్వరి




**తల్లాడ, జులై 9 (తెలంగాణ వాణి):**

మండల తాసిల్దారు కర్ణాకర్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియపరచిన హ్యూమన్ రైట్స్ నేషనల్ సెక్రెటరీ పర్వతం రాజేశ్వరి. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ సెక్రెటరీ ఐడి కార్డు మండల తాసిల్దారు కరుణాకర్ రెడ్డి ద్వారా తీసుకోవడం ఎంతో సంతోష్కరమని ఆమె తెలియపరచింది. దీనిలో భాగంగా తాసిల్దార్ మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ అంటే ప్రజలకు మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించాలని ఆరు చెప్పారు. అంతేకాకుండా పర్వతం రాజేశ్వరి మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ లో నేషనల్ సెక్రటరీగా ఐడి కార్డు తీసుకోవటం ఎంతో సంతోషకరమైన విషయం. నా యొక్క బాధ్యతను ఇంకా పెంపొందించ చేసింది నా యొక్క బాధ్యతను సగర్వంగా వినియోగించుకొని మహిళలపై వితంతులపై పసి పిల్లలపై జరుగుతున్నటువంటి దాడులను ఖండించే విధంగా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించే విధంగా ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు కొనసాగిస్తానని ఈ సందర్భంగా పర్వతం రాజేశ్వరి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ చిన్న యేసు, పార్వతి, కళ్యాణి, ఖాసింబి, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సీసీసీ ఫిర్యాదులపై సీపీ గౌష్ ఆలం సమీక్ష

**హుజురాబాద్, జులై 9, (తెలంగాణ వాణి ప్రతినిది) :**



హుజురాబాద్ ఏసీపీ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న సీసీసీ ఫిర్యాదులపై పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం గురువారం హుజురాబాద్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించి, బాధితులకు న్యాయం చేయాలని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో మరియు నేరాల నియంత్రణలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి నమ్మకాన్ని చూరగొనాలని ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో హుజురాబాద్ ఏసీపీ మాధవితో పాటు సీఐలు కరుణాకర్, వెంకట్, రామకృష్ణ ఎస్సైలు శేఖర్, క్రాంతి, స్వాతి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటీ కంపెనీల్లో కార్లు అటాచ్ మెంట్ ఇప్పిస్తామని మోసం

**ఇద్దరు అరెస్ట్ మూడు కార్లు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం**



**హనుమకొండ:జులై 09 (తెలంగాణ వాణి ప్రతినిది)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఏ.జే.మిల్స్ కాలనీ పోలీసులు వాహన యజమా నులను ఐటీ కంపెనీల్లో అటాచ్‌మెంట్ ఇప్పిస్తామని నమ్మించి కార్లు తీసుకుని, వాటిని ఇతరుల వద్ద తాకట్టు పెట్టి లక్షల రూపాయలు కాజేసిన ముఠాకు చెందిన ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు.వారి వద్ద నుంచి మూడు కార్లు,ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకు న్నారు.మొహమ్మద్ సోహైల్ అనే బాధితుడి మారుతి డిజైర్ కారును నెలకు రూ.35 వేల అద్దె వస్తుందని నమ్మించి నిందితుడు సింగారపు శ్యామ్ కుమార్ తీసుకున్నాడు. మొదట అడ్వాన్స్‌గా రూ.35 వేలు చెల్లించిన అనంతరం వాహనాన్ని ఇతరుల వద్ద తాకట్టు పెట్టి,అద్దె చెల్లించకుం డా మోసానికి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది.ఇదే తరహాలో పలువురు వాహన యజమానులను మోసం చేసినట్లు విచారణలో తేలింది.తెలంగాణ జంక్షన్ వద్ద గురువారం నిర్వహించిన వాహన తనిఖీలలో అనుమా నాస్పదంగా ప్రయాణిస్తున్న సింగారపుశ్యామ్‌కుమార్ (1),ఎం.డి.సోహైల్ (2)లను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు.వారి వద్ద నుంచి ఒక మారుతి డిజైర్ కారును స్వాధీనం చేసుకోవడంతో పాటు, వారి సమాచారంతో చింతల్ ఫ్లైఓవర్ కింద దాచిపెట్టిన మరో రెండు కార్లు (మారుతి ఎర్టిగా,మారుతి బలెనో) మరియు నేరాలకు ఉపయో గించిన హెచ్‌ఎమ్‌డీ కీప్యాడ్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ప్రధాన నింది తుడు సింగారపు శ్యామ్ కుమార్ గతంలో కూడా ఇలాంటి మోసాలకు పాల్పడి, చెన్నారావుపేట,ఇంటేజార్ గంజ్,ఏ.జే.మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లలో నమోదైన పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగు తున్నాయని,ఇతర బాధితులను గుర్తించడం,మిగిలిన వాహనాలను స్వాధీనం చేసుకోవడం,డిజిటల్,ఆర్థిక ఆధారాలను సేకరించడం వంటి అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.అరెస్టు చేసిన ఇద్దరు నింది తులను న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఏ.జే.మిల్స్ కాలనీ పోలీసులు వెల్లడించారు.

# ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

**- సేవే శ్వాసగా ప్రజలే కుటుంబంగా, కరోనా కష్టకాలంలో అండగా నిలిచిన మంత్రి సీతక్కకు ఘన జన్మదిన శుభాకాంక్షలు**



**ఏటూరునాగారం,జూలై9(తెలంగాణ వాణి):**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (డాక్టర్ సీతక్క) జన్మదినాన్ని పురస్కరించుకుని ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ నాయకత్వంలో ముందుగా కేక్ కట్ చేసి మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏటూరునాగారం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అరటిపండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి సీతక్క జన్మదినాన్ని సేవా దినోత్సవంగా నిర్వహించడం ద్వారా ప్రజాసేవ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గిరిజన ప్రాంతాలు, మారుమూల గ్రామాల్లో ప్రజలకు ఆహారం, మందులు, నిత్యావసర వస్తువులు అందిస్తూ వేలాది కుటుంబాలకు అండగా నిలిచిన మానవతామూర్తి మంత్రి సీతక్క అని కొనియాడారు. అధికారంలోకి రాకముందు నుంచి మంత్రి అయిన తర్వాత కూడా ప్రజాసేవనే లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సేవలందిస్తున్న నాయకురాలని ప్రశంసించారు.ములుగు నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి సీతక్క విశేష కృషి చేస్తున్నారని ,రోడ్లు,వంతెనలు,విద్య,వైద్యం,సాగునీరు,గిరిజన సంక్షేమం వంటి అనేక రంగాల్లో అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని తెలిపారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించే మంత్రి సీతక్కకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.అదేవిధంగా, ములుగు జిల్లా ఆత్మ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న చిటమట రఘుకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ రైతుల సంక్షేమం కోసం ఆయన సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి రాంబాబుకు ఘన సన్మానం

**- దళిత ప్రజా సంఘాల నాయకుల అభినందనలు**

**- ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్ష**



**కన్నాయిగూడెం,జూలై9 తెలంగాణ వాణి):**

ములుగు జిల్లాలోని కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన యువ నాయకుడు, భూటాయిగూడెం గ్రామ సర్పంచ్ జాడి రాంబాబుకు ఏటూరునాగారంలో దళిత ప్రజా సంఘాల నాయకులు గురువారం ఘన సన్మానం నిర్వహించారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి, జ్ఞాపికను బహూకరించి తమ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్‌గా జాడి రాంబాబు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధి పారిశుద్ధ్యం,తాగునీటి సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలులో విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. యువ నాయకుడిగా ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుని, సామాజిక బాధ్యతతో సేవలు అందిస్తున్నందుకే కాంగ్రెస్ పార్టీ ఆయనకు మండల అధ్యక్ష పదవిని అప్పగించిందన్నారు.ప్రత్యేకించి యువతను రాజకీయాల్లోకి ప్రోత్సహిస్తూ, పేదలు, దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడు జాడి రాంబాబు అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసే ప్రజానాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందన్నారు.మండల కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాలు కలగాలని దళిత ప్రజా సంఘాల నాయకులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జాడి రాంబాబు మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సేవే ధ్యేయంగా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలి

**ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ఫీజులు రాయితీ కల్పించాలి**

**సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్**

**అశ్వరావుపేట ఆర్సి జూలై 9 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో ప్రై వేటుపాఠశాలల్లో అధిక ఫీజులను వెంటనేనియంత్రించాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రము లోని ప్రైవేటు పాఠశాలలు శిశు మందిర్ స్కూల్,జీవన్ జ్యోతి స్కూలల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్నా సమస్యలను గుర్తించారు.ఈసందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రైవేటు పాఠశా లల్లో కోతుల బెడదను వెంటనే అరికట్టాలని ప్రైవేటుపాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకుస్కూల్ బ్యాగ్ లు యూనిఫాం,ఇతర మెటీరియల్ ఎలాంటి ఫీజులు వసూలు చేయా కుండా ప్రైవేటు యాజమాన్యాలే భరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు అసౌకర్యం కలగ కుండా ఎప్పుడూ ఎప్పటికప్పుడు పాఠశాలల చుట్టూ పక్కల పరిశ్రమ ప్రాంతాల్లో పరిశుభ్రత పాటిం చాలని అన్నారు.స్కూల్ ల్లో బ స్సులకు అన్ని అర్హతలు ఉన్న బస్సులు నడపాలని ఎటు వంటి పరిమిషన్ లేని ప్రైవేటు వాహనా లను సీజ్ చేయాల, నీ విద్యార్థులకు సరిపడా టీచర్లను నియ మించాలని, పాఠశాలల్లో విద్యార్థులకు మరుగు దొడ్లు అదనంగా నిర్మించాలని, డిమాండ్ చేశారు. శిశు మందిర్ స్కూల్ లో హాస్టల్ లో ఉండే విద్యార్థులకు వసతి కల్పించాలని అన్నారు. శిశు మందిర్ స్కూల్లో ఏఎన్ఎమ్ లను వెంటనే నియమించాలని, విద్యార్థుల పాఠ్యాపుస్తకాలు ప్రైవేటు వ్యక్తులతో అమ్మకాలు జరపకుం డా స్కూల్ యాజమాన్యం రాయి తీల పాఠ్యాపుస్తకాలు అందజే యాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వంనుంచి ఎప్పటికప్పుడు స్కూ ల్లో ఎంఇఓ పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారువిద్యార్థుల నుం డి బలవంతంగా అధిక ఫీజులు వసూలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నిమ్మలమధు,గోపగానిలక్ష్మీనరస య్య గడ్డం వెంకటేశ్వర్లు, తానం పావని, గడ్డం సూర్య నారాయణ,బైరు ప్ర సాద్, మోడే రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ సీసీసీ ఫిర్యాదులపై సీపీ గౌస్ ఆలం సమీక్ష



**హుజురాబాద్:జులై 09 (తెలంగాణ వాణి ప్రతినిది)**

హుజురాబాద్ ఏసీపీ కార్యాల యంలో పెండింగ్ లో ఉన్న సీసీసీ ఫిర్యాదులపై పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం గురు వారం హుజురాబాద్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారుల తో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడు తూ ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్లో ఉన్న కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించి ,బాధితులకు న్యాయం చేయాలని స్పష్టం చేశారు.శాంతిభద్రతల పరిరక్షణలో మరియు నేరాల నియంత్రణలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,ప్రజలకు అందుబా టులో ఉంటూ వారి నమ్మకా న్ని చూరగొనాలని ఈ సంద ర్భంగా సీపీ గౌస్ ఆలం సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో హుజురాబాద్ ఏసీపీ వి. మాధవితో పాటు సీఐలు కరుణాకర్,వెంకట్,రామకృష్ణ ఎస్సైలు శేఖర్,క్రాంతి,స్వాతి మరియుపోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే లక్ష్యం..

**వెయ్యి మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఆర్ఆర్‌కే ఫౌండేషన్**




**రామచంద్రపురం, జూలై 9: (తెలంగాణ వాణి ప్రతినిధి)**

సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పట్టణంలో ఆర్ఆర్‌కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద, నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమాజ సేవే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది లబ్ధిదారులకు బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూత అందించడం తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, వృద్ధులు పాల్గొని నిత్యావసర సరుకులు అందుకున్నారు. స్థానికులు ఆర్ఆర్‌కే ఫౌండేషన్ సేవలను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రముఖులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



**తల్లాడ, జూలై 9 (తెలంగాణ వాణి):**

మండలంలోని గోపాలపేట ప్రాథమికోన్నత పాఠశాలలో మువ్వా శ్రీనివాసరావు మనవడు శ్లోక్, మనవరాలు విదా పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ తాళ్ల సుధారాణి మాట్లాడుతూ, తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నిత్యం పాఠశాలకు పంపించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు తాళ్లూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం ద్వారా భావి పౌరులను తీర్చిదిద్ద వచ్చున్నారు.అనంతరం శ్లోక్, విదా పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మువ్వా శ్రీనివాసరావు, దిరిశాల శేషయ్య ,రాణి, సంధ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంపత్ కుమార్

**కొత్తగూడెం, జూలై 9 (తెలంగాణ వాణి):**



చుంచుపల్లి మండలం ఎన్‌కే నగర్ గ్రామపంచాయతీకి చెందిన మిడిదొడ్డి సంపత్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కవంపల్లి సత్యనారాయణ, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గద్దల రమేష్, రాష్ట్ర నాయకుడు ఆళ్ల మురళి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం । 10 । జూలై । 2026

# ప్రజా సమస్యను వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టులకు బెదిరింపులు

## దొమ్మటి వెంకన్నపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

వీణవంక, జూలై 9 ( తెలంగాణ వాణి ప్రతినిధి ) :



ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ వార్తలు ప్రచురించినందుకు తమను బెదిరించారని ముగ్గురు జర్నలిస్టులు వీణవంక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. వల్లభాపూర్ గ్రామానికి చెందిన జర్నలిస్టు కుమార్ యాదవ్ కొంగల, అలాగే పాత్రికేయులు పొంతటి రవీందర్ మరియు రసీదును, దొమ్మటి వెంకన్న తమను తీవ్ర పదజాలంతో బెదిరించాడని ఆరోపిస్తూ పోలీసులకు వేర్వేరుగా ఫిర్యాదులు సమర్పించారు. బాధ్యుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు తమకు, తమ కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని కోరారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, వల్లభాపూర్ గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు శంకరయ్య, లక్ష్మి తమకు జరిగిన అన్యాయాన్ని జర్నలిస్టుల దృష్టికి తీసుకురాగా, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సంబంధిత అంశాలను సేకరించి వార్త ప్రచురించారు. ఈ వార్త వెలువడిన అనంతరం ఆగ్రహానికి గురైన దొమ్మటి వెంకన్న, మరో పాత్రికేయుడికి ఫోన్ చేసి వార్త రాసిన జర్నలిస్టులను ఉద్దేశించి తీవ్ర హెచ్చరికలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ బెదిరింపులకు సంబంధించిన ఫోన్ ఆడియో రికార్డును సాక్ష్యంగా పోలీసులకు అందజేసినట్లు కుమార్ యాదవ్ తెలిపారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల విధి అని, విధి నిర్వహణలో భాగంగా వార్తలు రాసినందుకే బెదిరింపులకు పాల్పడటం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. ఈ ఘటనతో తమ వ్యక్తిగత భద్రతతో పాటు కుటుంబ సభ్యుల రక్షణపై కూడా ఆందోళన నెలకొన్నట్లు వెల్లడించారు. అదే ఘటనలో తమను కూడా బెదిరించారని ఆరోపిస్తూ పాత్రికేయులు పొంతటి రవీందర్, రసీదు కూడా వీణవంక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జర్నలిస్టులను బెదిరించడం మీడియా స్వేచ్ఛకు విఘాతం కలిగించే చర్య అని పేర్కొంటూ, సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఫిర్యాదులను స్వీకరించిన వీణవంక పోలీసులు ఘటనపై విచారణ ప్రారంభించినట్లు సమాచారం. సంబంధిత ఆధారాలను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలిపినట్లు తెలిసింది.

# యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో క్రీడలకు కొత్త ఊపు



నిర్మల్,09 (తెలంగాణ వాణి ప్రతినిధి)
రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి, నాణ్యమైన శారీరక విద్యకు ఊతమిచ్చే లక్ష్యంతో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గురువారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు, ఎంపీ పి.టి. ఉష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాల మేరకు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వర్చువల్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి బి. శ్రీకాంత్ రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో పీహెచ్‌డీ పూర్తి చేసిన గడ్డం రాముకు అభినందనలు



కొత్తగూడెం, జూలై 9 (తెలంగాణ వాణి):
ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పూర్తి చేసిన గడ్డం రామును పీఆర్టీయూ రాష్ట్ర నాయకుడు డి. వెంకటేశ్వరరావు (డీవీ) అభినందించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ డైరెక్టర్)గా పనిచేస్తున్న గడ్డం రాము, ఉద్యోగ బాధ్యతలతో పాటు ఉన్నత విద్యను కొనసాగిస్తూ డాక్టరేట్ పూర్తి చేశారు. ఎఫెక్ట్ ఆఫ్ సర్క్యూట్ ట్రైనింగ్ అండ్ ప్లయోమెట్రిక్ ట్రైనింగ్ ఫర్ ది డెవలప్‌మెంట్ ఆఫ్ మోటార్ ఫిట్‌నెస్ అమాంగ్ స్ప్రింటర్స్ ఆఫ్ తెలంగాణ అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్‌డీ పట్టా పొందారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఈవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గడ్డం రామును ఘనంగా సన్మానించారు. ఆయన పరిశోధనలు క్రీడా శిక్షణ, విద్యారంగానికి ఉపయోగపడతాయని డి. వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్య దర్శులు బి.రవి,సంగమేశ్వర్ రావు,కొమ్ముగూడెం ప్రధానోపాధ్యాయులు ఎస్.మాధవ రావు ,శ్రీనివాస రావు ,బాలాజీ ,పీఆర్టీయూ నాయకులు సుందరమ్మ ,ఎస్ జీఎఫ్ సెక్రటరీ వి.నరేష్ కుమార్ గారు,దమ్మపేట నాయకులు కోటేశ్వర రావు ,బాబు రావు ,దొడ్డా.రవి ,వెంకన్న బాబు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# ఇసుక మాఫియా కోరల్లో సామాన్యుడి ప్రాణాలు

- రైతన్న నోట్లో ఇసుక కొడుతున్న సర్కార్
- ఇసుక మైనింగ్ అనుమతుల వెనుక ఎవరి స్వార్థం?
- ఎవరి కోసం దోపిడీ..మితి మీరిన ఇసుక లారీల వేగం
- గాల్లో కలుస్తున్న చిన్న వాహనదారుల ప్రాణాలు
- గోదావరి తీరంలో వరద కోతలు
- జనవరి కంటే ముందే ఎండిపోతున్న వ్యవసాయ బోర్లు
- తెలంగాణ ఉద్యమకారుడు జాడి ఈశ్వర్ నేతకాని ఆగ్రహం

ములుగు,జులై9 (తెలంగాణ వాణి)
తెలంగాణ రాష్ట్రంలో ఇసుక మైనింగ్ పేరిట సాగుతున్న దందా సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని ,రైతాంగం నోట్లో ఇసుక కొడుతోందని తెలంగాణ ఉద్యమకారులు, ప్రముఖ సామాజిక కార్యకర్త జాడి ఈశ్వర్ నేతకాని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టారాజ్యంగా ఇసుక మైనింగ్‌లకు అనుమతులు ఇస్తూ, అధికారులు, ప్రభుత్వం చోద్యం చూస్తుండటం వల్ల గోదావరి తీరప్రాంతాలు, గ్రామాలు సర్వనాశనమవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం వర్షాలు సరిగా ఉండవని వాతావరణ కేంద్రం హెచ్చరిస్తుంది. ఇసుక ర్యాంపుల వల్ల ఇప్పటికి వ్యవసాయ బోర్లు అడుగంటినాయి. ఇకనైనా ఇసుక ర్యాంపులను ఈ ప్రాంతంలో ఆపాలి. లేకుంటే గోదావరి తీర ప్రాంత చేన్ల లో ఉన్న సాగు నీటి బోర్లలో చుక్క నీరు కూడా ఉండదని, రైతాంగానికి తీరని శోకం మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక సుదీర్ఘ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, ఇసుక అక్రమ రవాణా, మైనింగ్ వెనుక ఉన్న అసలు నిజాలను, ప్రజల కన్నీటి గాథలను ఎండగట్టారు. మృత్యు శకటాలుగా మారిన ఇసుక లారీలు.. బలవుతున్న అమాయకులు ప్రభుత్వం కాసులు కురిపించే ఇసుక రేవులకు ఇష్టమొచ్చినట్లు అనుమతులు ఇచ్చుకుంటూ




పోతోంది. కానీ, ఆ ఇసుకను తరలించే లారీల వల్ల ప్రతి రోజూ సామాన్య ప్రజలు రోడ్ల మీద శవాలుగా మారుతున్నారు. ఇసుక ర్యాంపుల వద్ద మెయిన్ రోడ్డు మీద కిలోమీటర్ల మేర లారీలను పెట్టి, వచ్చే పోయే వాహనాలకు చాలా ఇబ్బందికరంగా , వాహనాలు నడపలేని విధంగా రోడ్లపై లారీలు పెట్టడం పై పట్టించుకోని అధికారుల నిర్లక్ష్యం పూర్తిగా కనపడుతుందని మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా, మితిమీరిన వేగంతో నడుస్తున్న ఈ ఇసుక లారీలు మృత్యు శకటాలుగా మారాయి. ఎప్పుడు ఏ లారీ వచ్చి వెనుక నుండి తొక్కేస్తుందో తెలియక బైకులు, చిన్న వాహనాలపై వెళ్లే వాహనదారులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. చనిపోతున్నదంతా సామాన్య ప్రజానీకమే. ఇంట్లో సంపాదించే వ్యక్తి చనిపోయి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతుంటే.. ప్రభుత్వం, ఇసుక సొసైటీలు మాత్రం కోట్ల రూపాయల లాభాలు గడిస్తున్నాయి. ఎవరి స్వార్థం కోసం ప్రజల ప్రాణాలతో ఈ చెలగాటం? అని జాడి ఈశ్వర్ ప్రశ్నించారు.

**రోడ్లు ధ్వంసం.. ఏ గుంత ఎక్కడుందో తెలియని నరకం!**

భారీ ఇసుక లారీల ఓవర్ లోడింగ్ కారణంగా పల్లెల్లోని, పట్టణాల్లోని రోడ్లు పూర్తిగా పాడైపోయాయని ఆయన మండిపడ్డారు. ఈ రోజు రాష్ట్రంలో ఇసుక రవాణా జరిగే రూట్లలో రోడ్లు లేవు.. కేవలం గుంతల సామ్రాజ్యాలే కనిపిస్తున్నాయి. ఎక్కడ ఏ గుంత ఉందో అర్థం కాక రాత్రి వేళల్లో వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. బైక్‌లపై వెళ్లే గర్భిణీలు, వృద్ధులు, నరకయాతన అనుభవిస్తున్నారు. 108 వాహనాలు, బస్ లు కూడా తిరగలేని పరిస్థితి ఉంది. ఈ రోడ్లను బాగు చేయాలన్న కనీస జ్ఞానం అటు అధికారులకు గానీ, ఇటు పాలకులకు గానీ లేదు. ప్రజలు పన్నులు కడుతున్నది ఇసుక లారీల కింద పడి చావడానికా? అని ఈశ్వర్ నేతకాని నిలదీశారు.

**రైతు కన్నీటి గాథ: ఎండిపోతున్న బోర్లు.. గోదావరి వరద కోతలు!**

ఇసుక మైనింగ్ కేవలం రోడ్లనే కాదు, పచ్చని వ్యవసాయాన్ని కూడా నిలువునా ముంచేస్తోందని ఆయన ఆరోపించారు. ఇసుక మైనింగ్ ల వల్ల భూగర్భ జల మట్టం పాతాళానికి పడిపోయింది. చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ నీటి బోర్లలో చుక్క నీరు లేని పరిస్థితి దాపురించింది. వ్యవసాయాన్ని నమ్ముకుని బ్రతుకుతున్న రైతన్న నోట్లో ఈ ప్రభుత్వం ఇసుక కొడుతోంది. ఇంతకంటే ఘోరం మరొకటి ఉంటుందా? అంతేకాదు, మైనింగ్ మితిమీరడం వల్ల గోదావరి ఒడ్డున ఉన్న పచ్చని చేన్లు, పంట పొలాలు గోదావరి వరద కోతకు గురవుతున్నాయి. వరదలు వచ్చినప్పుడు ఇసుక లేకపోవడంతో నది ఒడ్డు కొట్టుకుపోయి వందలాది ఎకరాల పంట భూములు నదిలో కలిసిపోతున్నాయి. రైతన్న సర్వస్వం కోల్పోతున్నాడు అని ఆవేదన వ్యక్తం చేశారు.

**పదేళ్లు ఇసుక సొసైటీలను ఆపితేనే రైతన్నకు విముక్తి! లేదంటే రైతు పట్టణాలకు వలస పోయే పరిస్థితి వస్తుంది**

ఈ దందాకు అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో తెలంగాణ పల్లెలు శ్మశానాలుగా మారతాయని జాడి ఈశ్వర్ హెచ్చరించారు. సామాన్య ప్రజలు, రైతులు కోలుకోవాలంటే.. ఇసుక సొసైటీలను, ఇసుక మైనింగ్‌లను కనీసం పది సంవత్సరాల పాటు పూర్తిగా నిలిపివేయాలి. అప్పుడే భూగర్భ జలాలు పైకి వస్తాయి, నదులు కోతకు గురికాకుండా ఉంటాయి, రైతన్న కోలుకుంటాడు. లేకుంటే రైతులు బ్రతుకు దెరువు కోసం పట్టణాలకు వలస పోయే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.. అసలు ఈ ఇసుక మైనింగ్ ఎవరి కోసం చేస్తున్నారు? ఈ వందల కోట్ల రూపాయల డబ్బులు ఎక్కడికి పోతున్నాయి? ఎవరి జేబులు నిండుతున్నాయి? ప్రజా ధనాన్ని, ప్రకృతి సంపదను దోచుకుంటూ చోద్యం చూస్తున్న అధికారులు ఇప్పటికైనా నిద్ర లేవాలి అని డిమాండ్ చేశారు.

**ఉద్యమ కార్యాచరణ తప్పదు!**

ప్రభుత్వం, మైనింగ్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ మైనింగ్‌లను, ఇష్టారాజ్యంగా ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని.. ధ్వంసమైన రోడ్లను యుద్ధప్రాతిపదికన బాగు చేయాలని జాడి ఈశ్వర్ నేతకాని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సామాన్య ప్రజలను, నష్టపోయిన రైతాంగాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, అవసరమైతే రాష్ట్ర రాజధాని నడి బొడ్డున ఉద్యమాలు చేయడానికి సిద్ధం అని, సెక్రటేరియట్, అసెంబ్లీ ఎదుట మా నిరసన తెలియజేస్తామని, ఇసుక లారీలను, మైనింగ్ ప్రాంతాలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.

# బాల్యం నుంచే చదువుపై ఆసక్తి పెంచుకుంటేనే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు

- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా ఎస్పీ

గాదిగూడ, జులై : 09 ( తెలంగాణ వాణి ప్రతినిధి )
గాదిగూడ మండలం లోకారి గిరిజన సంక్షేమ బాలికల మినీ గురుకుల పాఠశాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఆదివాసీ ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్య, ఉపాధి, భవిష్యత్ లక్ష్యాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బాల్యం నుంచే చదువుపై ఆసక్తి పెంపొందించుకొని ప్రతిరోజూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, లైబ్రరీలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో విజయాలు సాధించగలరని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతో పాటు ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ తదితర రంగాలపై ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను వెలికితీసే దిశగా కృషి చేయాలని సూచించారు. ఆదివాసీ ప్రాంతాల విద్యార్థులు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా ఎస్పీ విద్యార్థులతో కలిసి సామూహిక భోజన



కార్యక్రమంలో పాల్గొని వారితో కలిసి భోజనం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి నాణ్యతపై ఆరా తీశారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి చదువులు, లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు. పాఠశాల విద్యార్థులకు మేధాశక్తిని పెంచే విధంగా చెస్, బిజినెస్, పలు క్రీడా సామాగ్రిని అందజేసి చదువుతోపాటు ఆటలపై ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే , నార్నూర్ సీఐ అంజమ్మ, గాదిగూడ ఎస్సై రమ్య, ఆదివాసీ నాయకులు దౌలత్‌రావు తుడసం, అమృతరావు, దుర్గ పటేల్, ఉపాధ్యాయుడు శేఖర్, విద్యార్థులు పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తరగతి గదిలో కలెక్టర్.. ఉపాధ్యాయులకు పాఠాలు

## విద్యార్థి కేంద్రిత బోధనపై ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్, జూలై 09 (తెలంగాణ వాణి ప్రతినిధి)
జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారిక బాధ్యతలతో పాటు విద్యా రంగం పట్ల తన ప్రత్యేక శ్రద్ధను మరోసారి చాటి చెప్పారు. గురువారం జిల్లా కేంద్రంలోని విజయ హైస్కూల్ లో నిర్వహిస్తున్న ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన, పరిశీలనకే పరిమితం కాకుండా స్వయంగా బోధన చేపట్టి ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేశారు. స్మార్ట్ బోర్డు సహాయంతో పాఠ్యాంశాలను ఎలా ప్రభావవంతంగా బోధించాలనే అంశాలను వివరిస్తూ, విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే బోధనా పద్ధతులపై సూచనలు చేశారు. క్లిష్టమైన అంశాలను సరళంగా వివరించడం, విద్యార్థులను ఆలోచింపజేసే ప్రశ్నలు అడగడం, తరగతి గదిలో ప్రతి విద్యార్థి భాగస్వామ్యాన్ని పెంచే విధానాలను వివరించారు. శిక్షణలో



పాల్గొన్న ఉపాధ్యాయులతో కలెక్టర్ నేరుగా సంభాషించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. బోధనలో ఎదురయ్యే సవాళ్లు, వాటికి అనుసరించాల్సిన సమర్థవంతమైన విధానాలపై చర్చించారు. ఉపాధ్యాయులు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇస్తూ, నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేయాలి

- డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న



కొత్తగూడెం, జూలై 9 (తెలంగాణ వాణి)
కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు), బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీ) అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌ఏలు, బీఎల్‌ఓలతో మాట్లాడిన దేవి ప్రసన్న, ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరును నమోదు చేయడంతో పాటు, తప్పులు, అభ్యంతరాలు, మార్పులు, చేర్పుల ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితా పారదర్శకంగా, నిర్దిష్టంగా ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్న ఆమె, అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడానికి కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలు ప్రజలకు పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి లింగోజీ, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. ప్రసాద్ బాబు, మంద హనుమంతు, జిల్లా అధికార ప్రతినిధి వై. శ్రీనివాస్ రెడ్డి, కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతలపూడి రాజశేఖర్, 28వ డివిజన్ కార్పొరేటర్ జల్లి విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు నాగేశ్వరరావు, కార్యకర్తలు, బీఎల్‌ఏలు, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం ప్రధాన పూజారికి డాక్టరేట్ ప్రధానం

కొత్తగూడెం, జూలై 9 (తెలంగాణ వాణి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ శివాలయం ప్రధాన అర్చకులు ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్వాంసులు మద్దిరాల ముక్తేశ్వర రావుకు అమెరికన్ యునైటెడ్ యూనివర్సిటీ పూదుచ్చేరిలోని కంభన్, కలైరంగం ఆడిటరియంలో ఫౌండర్, డైరెక్టర్ కె. వెంకటేశం చేతులమీదుగా గురువారం డాక్టరేట్ ను ప్రధానం చేశారు. 40 సంవత్సరాల అనుభవం కలిగి ఉండి భజన బృందాలను రెండు తెలుగు రాష్ట్రాలలో తయారుచేసి ఆధ్యాత్మికత వైపు నడిపిస్తున్నారని ప్రశంసించారు. ఈయనకు సంగీతంలో 48 గంటలు హార్మోనియం ప్రదర్శన ఇచ్చినందుకు హార్మోనియం విధ్వన్వమని బిరుదుతో సత్కరించారు. కాకినాడలో భజన పోటీలలో అద్భుతమైన న్యాయనిర్ణితగా వ్యవహరించినందుకు కాకినాడ కమిటీ ఆధ్వర్యంలో స్వర్ణ సింహా కంకణం బహుకరించి సత్కరించి సువర్ణ సింహ తలాట సన్మాన గ్రహీతగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమెరికన్ యునైటెడ్ యూనివర్శిటీ బాధ్యులకు, ముక్తేశ్వర్ రావుకు ధన్యవాదములు తెలిపారు. ముక్తేశ్వర్ రావు ను కొత్తగూడెం అర్చకులు, పుర ప్రముఖులు, శివ భక్తులు అభినందించారు.

# తాడిచర్ల2 బొగ్గు బ్లాక్ కోసం తొలి ఉద్యమం చేసింది ఎఐటియుసిదే

- ఎఐటియుసిదే మిర్యాల రంగయ్య

కొత్తగూడెం సింగరేణి, జూలై 9 (తెలంగాణ వాణి)
తాడిచర్ల2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని 2013లోనే ఎఐటియుసి ఉద్యమాన్ని ప్రారంభించిందని, అనంతరం 2017 మే 12 నుంచి 18 వరకు సింగరేణి జాతా పేరుతో తాడిచర్ల2 ప్రాజెక్టును సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ బస్సు యాత్ర నిర్వహించిన ఏకైక కార్మిక సంఘం ఎఐటియుసి మాత్రమేనని అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య తెలిపారు. కార్పొరేట్ ఏరియా మెయిన్ వర్క్‌షాప్‌లో గురువారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్మికుల పట్ల యాజమాన్యం అవలంబిస్తున్న మొండి వైఖరిని తీవ్రంగా ఖండించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి, కార్మికులకు రావాల్సిన లాభాల వాటాను చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, పెర్క్స్‌పై విధిస్తున్న ఆదాయ పన్నును రద్దు చేయాలని పేర్కొన్నారు.




సింగరేణి వ్యాప్తంగా గనులు, వివిధ విభాగాల్లో ఉన్న ఖాళీలన్నింటినీ తక్షణమే భర్తీ చేయాలని కోరారు. గత పదేళ్ల పాలనలో కార్మికుల సంక్షేమం కోసం చెప్పుకోదగ్గ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అయితే ఇప్పుడు సానుభూతి కోసం మాట్లాడడం సమంజసం కాదన్నారు. కార్మికులు అన్ని విషయాలను నిశితంగా గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, ఉపాధ్యక్షుడు క్రిస్టోఫర్, పిట్ కార్యదర్శి సుధీర్, నాయకులు వేమన చారి, దినేష్, సత్యనారాయణ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం । 10 । జూలై । 2026

## ఎంపీ రవిచంద్రకు పార్లమెంటరీ పార్టీ బాధ్యతలు

### కొత్తగూడెంలో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



**కొత్తగూడెం, జూలై 9 (తెలంగాణ వాణి):** రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా నియమించడాన్ని పురస్కరించుకుని కొత్తగూడెంలో పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించాయి. టీబీజీకేఎస్ కార్యాలయంలో చుంచుపల్లి మాజీ ఎంపీపీ బాధావత్ శాంతి సమక్షంలో కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధావత్ శాంతి మాట్లాడుతూ, పార్టీకి విధేయంగా పనిచేస్తున్న రవిచంద్రకు కేసీఆర్ తగిన గుర్తింపు ఇచ్చారని, పార్లమెంట్‌లో బీఆర్ఎస్ తరఫున సమర్థంగా గళం వినిపిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు సంకు బాపన అనుదీప్, జిల్లా నాయకులకు బొమ్మిడి రమాకాంత్, పెయింటర్ రాజేష్, ముత్యాల రాజేష్, బొమ్మిడి శ్రీకాంత్, వేమునూరు శివ, జగడం కిరణ్, సర్పంచులు రతన్ నాయక్, బలరాం నాయక్, ముద్దంగుల మహేష్, రాజేష్, సచిన్, పూర్ణా నాయక్, కరాటే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణా తరగతుల్లో నూతన విషయాలను నేర్చుకొని నాణ్యమైన విద్యను బోధించండి : డిఈఓ వాసంతి



**కొత్తగూడెం, జూలై 9 (తెలంగాణ వాణి)** పాఠశాల విద్యా శాఖ ఎస్ సి ఈ ఆర్ టి ఆధ్వర్యంలో కొత్తగూడెం ఆనందఖని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయ జిల్లా స్థాయి వృత్యంతర శిక్షణ తరగతులను భద్రాద్రి జిల్లా డి ఈ ఓ వాసంతి ముఖ్య అతిథి గా పాల్గొని ప్రారంభిచారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి నుండి రెండు దఫాలుగా ( మూడు రోజుల పాటు ) జరగనున్న ఈ శిక్షణ తరగతుల్లో ఉపాధ్యాయులు నూతన డిజిటల్ జ్ఞానం ను, బోధన పద్ధతులను నేర్చుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని సూచించారు. భద్రాద్రి జిల్లా ను రాష్ట్రము లో టాప్ టెన్ స్థానం లో ఉండటానికి తగిన కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో కోర్స్ డైరెక్టర్ కొత్తగూడెం మండల విద్యాధికారి మధురవాణి, ఏ యమ్ ఓ మాధవరావు, ఏ ఎస్ ఓ సతీష్ కుమార్, సి యమ్ ఓ సైదులు, జిల్లా డి ఆర్ పి లు, వివిధ మండలాల హిందీ, ఇంగ్లిష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి భూమికి భూధార్ యూనిక్ నంబర్: రెవెన్యూ శాఖ



**కొత్తగూడెం, జూలై 9 (తెలంగాణ వాణి):** రాష్ట్రంలోని ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపుగా భూధార్ యూనిక్ నంబర్ కేటాయించే లక్ష్యంతో రీ సర్వేను అత్యాధునిక సాంకేతికతతో పారదర్శకంగా నిర్వహించాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో డీజీపీఎస్, జీఐఎస్ వంటి సాంకేతికతతో రీ సర్వే చేపట్టి భూములకు యూనిక్ నంబర్లు కేటాయిస్తామని తెలిపారు. గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి, సర్వేయర్లకు శిక్షణ అనంతరం ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. భూ భారతి దరఖాస్తులను 60 రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలో రీ సర్వేను పారదర్శకంగా అమలు చేస్తామని, భూ భారతి వెబ్‌సైట్‌లోని సాంకేతిక సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

## ప్రజా పోరాటాలకు రాజకీయ శిక్షణ దోహదపడాలి బాగం హేమంతరావు




**భద్రాచలం, జూలై 9 (తెలంగాణ వాణి):** ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయడంలో రాజకీయ శిక్షణ దోహదపడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాగం హేమంతరావు అన్నారు. భద్రాచలంలోని రెడ్డి సత్రంలో నిర్వహించిన సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలను మరింత ఉధృతం చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు ప్రజల్లో ఉంటూ సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పార్టీ కార్యక్రమాలు, పాదయాత్రలను విజయవంతం చేయాలని సూచించారు. సమావేశానికి నరాటి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం కల్లూరు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ పుల్లారెడ్డి, ఎస్ డి సలీం, వెంకటేశ్వరరావు, సలిగంటి శ్రీనివాస్, మున్నా లక్ష్మీకుమారి, వి పూర్ణచంద్రరావు, చంద్ర నరేంద్రకుమార్, కంచర్ల జమలయ్య, మువ్వ వెంకటేశ్వరరావు, రేసు ఎల్లయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్ కె ఫహీమ్, దేవరకొండ శంకర్ తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న ఇద్దరు యువకులు

**కొత్తగూడెం, జూలై 9 (తెలంగాణ వాణి):** మెదరబస్తీ ప్రాంతంలో గంజాయి సేవిస్తున్న ఇద్దరు యువకులను కొత్తగూడెం 3 టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ ఆదినారాయణ తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో వారిని గుర్తించి వైద్య పరీక్షల అనంతరం కేసు నమోదు చేశారు. గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై కౌన్సెలింగ్ నిర్వహించి, అనంతరం న్యాయస్థానంలో హాజరుపరిచి డీ-అడిక్షన్ సెంటర్‌కు పంపనున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల కొనుగోలు, విక్రయం, రవాణా, వినియోగంపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరిస్తూ, అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు లేదా డయల్-112కు తెలియజేయాలని ప్రజలను కోరారు.



# కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్‌లో మురుగు కంపు

### - ముక్కు మూసుకుని ప్రయాణం పట్టించుకోని అధికారులు









**కొత్తగూడెం, జూలై 9 (తెలంగాణ వాణి ప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ పారిశుద్ధ్య లోపంతో దుర్భరంగా మారింది. బస్టాండ్ ప్రాంగణంలోని మురుగుదొడ్ల నుండి మురుగునీళ్లు వెళ్లే పైప్ లైన్ పగిలిపోవడంతో బస్టాండ్ ప్రాంతం తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. నిత్యం వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే ఈ బస్టాండ్‌లో ముక్కు మూసుకుని వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. మురుగునీరు ద్వారా వచ్చే కంపు వల్ల బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులతో పాటు ఆర్టీసీ సిబ్బంది కూడా ఇబ్బంది పడుతున్నారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలు బస్సుల కోసం వేచి ఉండే సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసన కారణంగా బస్టాండ్‌లో కొద్దిసేపు కూడా నిలబడలేని పరిస్థితి ఉందని వారు వాపోతున్నారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే బస్టాండ్‌లో పారిశుద్ధ్య నిర్వహణపై సంబంధిత అధికారులు, ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థను సరిచేయడం, బస్టాండ్ పరిసరాలను నిత్యం శుభ్రం చేయడం వంటి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వెంటనే ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టి, ప్రయాణికులకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## బీజేపీ ఎండోమెంట్ సెల్ జిల్లా కన్వీనర్‌గా కస్తూరి సుధాకర్



**కొత్తగూడెం, జూలై 9 (తెలంగాణ వాణి):** భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ (ధార్మిక) సెల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్‌గా కస్తూరి సుధాకర్‌ను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు సూచన మేరకు రాష్ట్ర ఎండోమెంట్ సెల్ కన్వీనర్ అన్నవజ్జుల సూర్యప్రకాష్, రాష్ట్ర కో-కన్వీనర్ నిరంజన్ దేశాయ్ సమక్షంలో ఈ నియామకాలు జరిగాయి. జిల్లా కో-కన్వీనర్లుగా పంజాల రమేష్, దండా రామచంద్రరావు, జాయింట్ కన్వీనర్‌గా చింతల శాంతకుమారిని కూడా నియమించారు. ఈ సందర్భంగా కస్తూరి సుధాకర్ మాట్లాడుతూ, తనకు అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నిబద్ధతతో బాధ్యతలు నిర్వర్తిస్తానని పేర్కొన్నారు.

## 11వ రోజుకు చేరిన ఏరియా ఎగ్జిక్యూటివ్ రిలే నిరాహార దీక్షలు



**కొత్తగూడెం సింగరేణి, జూలై 9 (తెలంగాణ వాణి)** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆఫీస్ వద్ద ఏరియా కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం నాటికి 11 రోజులకు చేరింది. ప్రధానంగా పి ఆర్ పి వెంటనే చెల్లించాలని, పే అప్గ్రేడషన్ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. 11 వ రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా అధికారులందరూ హాజరై సీఎంఓ ఏ ఐ వర్ధిల్లాలని , సింగరేణి యాజమాన్యం పిఆర్పి ని వెంటనే చెల్లించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంతేగాక పే అప్గ్రేడషన్ చేయాలి అని నల్ల బ్యాడ్జీలు ధరించి ప్ల కార్డులు చేతబట్టి నినాదాలు చేశారు.